# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.29.04.2018.**

## <u>మోటారు సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడే పాత నేరస్థుడు అరెస్ట్</u>

***అతని వద్దనుండి సుమారు రూ.30 వేలు విలువైన మోటారు సైకిళ్ళు-2 స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు బైకు దొగతనం చేసే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.29.04.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ ఇబ్రహీంపట్నం దర్మల్ పవర్‌స్టేషన్ సమీపంలో ఇబ్రహీంపట్నం పోలీసువారితో కలసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా దొంగిలించిన వాహానాలతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాత నేరస్థుడిని గమనించిన సిసిఎస్ పోలీసు వారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు వివిధ పార్కింగ్ ప్రదేశాలలో మరియు షాపు ముందు పార్క్ చేసిన బైకులను మారుతాళాలను ఉపయోగించి బైకులు-2 దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతనిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సుమారు రూ.30 వేలు విలువ కలిగిన బైకులు-2 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితుల వివరాలు:</u>**

**1) విజయవాడ ఇబ్రహీంపట్నంకు చెందిన కందివలస అంకమ రావు (25) పాత నేరస్థుడు**

పై నిందితుడు ఇబ్రహీంపట్నం ఏరియాలో బైకు మెకానిక్‌గా పనిచేసేవాడు తనకు ఉన్న బైకు మెకానిక్ అనుభవంతో విజయవాడ నగరంలో ఇబ్రహీంపట్నం, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బైకు దొంగతనాలకు పాల్పడి అరెస్ట్ కాబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చి తన పాత నేర ప్రవృత్తిని మానక తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మరలా బైకు దొంగతనాలకు పాల్పడినాడు ఈ క్రమంలో విజయవాడ గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కృష్ణాజిల్లా కంచికచెర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం-2 బైకులను దొంగతనానికి పాల్పడటం జరిగింది

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపించడం జరిగింది. ఈ క్రమంలో సి.సి.ఎస్ పోలీసు వారు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారు విజయవాడ ఇబ్రహీంపట్నం దర్మల్ పవర్‌స్టేషన్ సమీపంలో ఇబ్రహీంపట్నం పోలీసువారితో కలసి వాహనాలు తనిఖీలు నిర్వహించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.29.04.18న విజయవాడ ఇబ్రహీంపట్నం దర్మల్ పవర్‌స్టేషన్ సమీపంలో ఇబ్రహీంపట్నం పోలీసువారితో కలసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా దొంగిలించిన వాహానాలతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాత నేరస్థుడైన అంకమరావును గుర్తించి అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి బైకులు-2 **వాటి విలువ సుమారు రూ. 30 వేలు విలువైన చోరీ సొత్తును** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --